విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882
# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA
Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:39 | volume: 1, Issue:39 | శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

## నక్సలైట్లు లొంగిపోయే వరకు ఊరుకోబోము



న్యూఢిల్లీ : మావోయిస్టులను అంతమొందించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చడమే మోడీ ప్రభుత్వ లక్ష్యమని తేల్చి చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని కర్రెగుట్ట కొండలపై 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను విజయవంతంగా నిర్వహించిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్, కోబ్రా జవాన్లు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగించారు. నక్సలైట్లందరూ లొంగిపోయే వరకు లేదా నిర్మూలించే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. దేశంలోని తక్కువ అభివృద్ధి చెందిన కొన్ని ప్రాంతాలకు నక్సల్స్ తీవ్ర నష్టం కలిగించారని, పాఠశాలలు, ఆస్పత్రులకు అంతరాయం కలిగించారని, అంతేగాక ప్రభుత్వ సంక్షేమ పథకాలనూ అడ్డుకుంటున్నారని విమర్శించారు. నక్సల్స్ ఏరివేత వల్ల ప్రజల జీవితాల్లో మార్పులు వస్తున్నాయన్నారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నొక్కి చెప్పారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ టైంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో నూతన అధ్యాయంగా గుర్తుండిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, డిప్యూటీ సీఎం విజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం చూపేందుకు ప్రణాళికలను సిద్ధం చేయండి

- రోడ్లు, పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి...
- కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో కామారెడ్డి జిల్లాకు కూడా అంత సాయం చేస్తా...
- వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది...
- నష్టపోయిన వారిని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుంది...
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో వరదల నష్టాన్ని అంచనా వేయాలి...
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి...



భారీ వర్షాలు, వరదల వల్ల నష్టం జరిగిన చోట శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలను తొలగించేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. రోడ్లు, పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి స్థానికులతో మాట్లాడారు. కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో కామారెడ్డి జిల్లాకు కూడా అంత సాయం చేస్తానని మాటిచ్చారు. వరద నష్టంపై గ్రామాల వారిగా అంచనాలు రూపొందించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జీలు, మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు పంట నష్టానికి సహాయం అందిస్తామన్నారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, తోట లక్ష్మీ కాంతారావు, కాటిపల్లి వెంకట రమణారెడ్డితో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. "వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. నష్టపోయిన వారిని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుంది. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో వరదల నష్టాన్ని అంచనా వేయాలి. పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు కూడా అంచనాలు రూపొందించాలి" అని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు.


## ఫేక్ న్యూస్‌తో ప్రమాదం



-ఉదయనిధి స్టాలిన్ హెచ్చరిక..

చెన్నై: సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే నా కామెంట్స్‌ను తప్పుగా చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా సవాళ్లపై జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన మాటలను వక్రీకరించి దేశవ్యాప్తంగా వ్యాప్తి చేశారని ఈ దుష్ప్రచారంతో నా తలను నరికేయాలనే దాకా పరిస్థితులు వెళ్లాయని తెలిపారు. తప్పుడు సమాచారం చాలా ప్రమాదకరమైందన్నారు. 'గ్లోబల్ రిస్క్ రిపోర్ట్ 2024 తప్పుడు సమాచారాన్ని ప్రపంచానికి రెండో అతిపెద్ద ముప్పుగా పేర్కొంది. రాబోయే రెండేళ్లలో, తప్పుడు సమాచారం ప్రపంచానికి అతిపెద్ద ముప్పుగా పరిణమిస్తుంది' అని చెప్పారు. 'మూడేళ్ల క్రితం నేను ఓ సభలో మాట్లాడుతూ.. అందరూ సమానంగా పుడతారని, పుట్టుకతో ఎవరూ ఉన్నతంగా లేదా తక్కువగా పరిగణించబడరని చెప్పాను. ఇది నిజమైతే, దానిని తొలగించాలి, కానీ దానిని వక్రీకరించారు. నేను జాతి విధ్వంసానికి పిలుపునిచ్చానని పుకార్లు సృష్టించారు' అని వ్యాఖ్యానించారు. నిజం కంటే రెండింతలు వేగంగా నకిలీ వార్తలు వ్యాపిస్తున్నాయని దీనిని నియంత్రించాలని పిలుపునిచ్చారు.

## 7 ఏళ్లలో తొలిసారి పంజాబ్‌ను
# ముంచెత్తిన భారీ వరదలు



చంఢీగఢ్: భారీ వర్షాల ప్రభావంతో పంజాబ్ అతలాకుతలం అవుతోంది. గత 37 ఏళ్లలో ఎన్నడూ చూడని పరిస్థితులు రాష్ట్రం ఎదుర్కొంటోంది. మొత్తం 23 జిల్లాలు వరదల ముప్పులో చిక్కుకున్నాయి. దాదాపు 1.48 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూములు నీటమునిగిపోయాయి. ఇప్పటివరకు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 3.50 లక్షల మంది బాధితులను రక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపడుతోంది. ఈ నెల 7వ తేదీ వరకు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సట్లెజ్, బియాస్, రావి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో నదుల పరివాహక ప్రాంతాల్లో జీవన విధానం పూర్తిగా దెబ్బతింది. స్థానికంగా కురుస్తున్న వర్షాలు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. గురుదాస్‌పుర్, పఠాన్‌కోట్, కపుర్తలా, తరన్‌తారన్, ఫిరోజ్‌పుర్, హోషియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాలు అత్యధికంగా ప్రభావితమయ్యాయి. రూప్‌నగర్, పటియాలా జిల్లాల్లో ప్రజలను అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సైన్యం, ఎన్డీఆర్‌ఎఫ్, బీఎస్‌ఎఫ్‌తో పాటు స్థానిక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. సీఎం భగవంత్ మాన్ ఇప్పటికే ఫిరోజ్‌పుర్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఆయనతో పాటు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా గురువారం మరోసారి వరద ప్రాంతాలను పర్యటించనున్నారు. ఇదే సమయంలో ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా మంత్రులతో కలిసి తరన్‌తారన్ జిల్లా ముంపు ప్రాంతాలను పరిశీలించారు. మరోవైపు ఆప్ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా సహాయక చర్యల కోసం రూ. 3.25 కోట్లు ప్రకటించారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో అదృశ్యమైన
## ముగ్గురు పిల్లల మృతదేహాలు లభ్యం




నాగర్ కర్నూల్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అదృశ్యమైన ముగ్గురు చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి. కల్వకుర్తి మండలం తాండ్ర శివారులో మృతదేహాలు దొరికాయి. చిన్నారులను తండ్రే పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు తెలుస్తోంది. బుధవారం శ్రీశైలం-హైదరాబాద్ నేషనల్ హైవే పైన వెల్దండ మండలం పెద్దాపూర్ రెవెన్యూ శివారున బుర్రకుంట సమీపంలో చెట్ల మధ్య వ్యాపారి విగతజీవిగా పడి ఉండటాన్ని కొందరు రైతులు గమనించారు. అక్కడ బైక్, పురుగు మందు డబ్బా కనిపించడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. వెల్దండ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన కుటుంబ సభ్యులతో స్థానిక ఎస్ఐ ఎస్.కురుమూర్తి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా తన వెంట తీసుకెళ్లిన ఇద్దరు కుమార్తెలు, కుమారుడిని వెంకటేశ్వర్లు ఏమైనా చేసి ఆత్మహత్య చేసుకున్నాడా? లేదా పిల్లలను విడిచిపెట్టి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడా? అనేది మిస్టరీగా మారింది. దీనిపై అన్ని కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు తండ్రితో వచ్చి అదృశ్యమైన ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం పోలీసులు గాలించారు. గత నెల 31న అమ్రాబాద్ మండలం మన్ననూర్ నుంచి అచ్చంపేట మండలం హాజీపూర్ మీదుగా నల్గొండ జిల్లా డిండి వైపు వెళ్లినట్లు వారు తెలుసుకున్నారు. దీంతో అప్రమత్తమై అచ్చంపేట, ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌లకు చెందిన పోలీసులు డ్రోన్ కెమెరాతో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు ఆచూకీ లభించకపోవడంతో గురువారం కూడా గాలింపు చర్యలు చేపట్టారు. కల్వకుర్తి మండలం తాండ్ర శివారులో అదృశ్యమైన ముగ్గురు చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

## నగరంలో గణేష్ నిమజ్జనానికి సర్వంసిద్ధం..




హైదరాబాద్: నగరంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నగర వ్యాప్తంగా 303 కిలోమీటర్లు మేర గణేష్ శోభాయాత్రలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పుకొచ్చారు. నగరంలో 13 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. 30 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భద్రత, రవాణా కోసం 160 గణేష్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయబడ్డాయని అధికారులు వెల్లడించారు. నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులను, 72 కృత్రిమ కొలనులను ఏర్పాటు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు నిమజ్జన స్థలాల్లో సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ప్రజల రక్షణ కోసం హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. 200 మంది గజ ఈతగాళ్లను చెరువులు, కొలనుల వద్ద ఉంచినట్లు వెల్లడించారు. శానిటేషన్ కోసం 14,486 మంది సిబ్బందిని తీసుకున్నామని అన్నారు. నిమజ్జన యాత్ర మార్గాల్లో 56,187 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ నెల 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ఖైరతాబాద్ వినాయక నిమజ్జనం 6వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలోపు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు వెల్లడించారు. నగరంలో వినాయక నిమజ్జనాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు కూడా అలర్ట్ అయ్యారు. భారీ వర్షాలకు నగరంలోని పలుప్రాంతాల్లో రహదారులు గుంతలమయంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డు సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. డే అండ్ నైట్ రోడ్ల మరమ్మతు పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికి 11,442 గుంతలను పూడ్చి వేసినట్లు స్పష్టం చేశారు. రేపు(శుక్రవారం) అర్ధరాత్రి వరకు నగర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## చైనా, బ్రెజిల్ కూడా భారీగా సుంకాలతో
## విరుచుకుపడుతోందన్న ట్రంప్




పలు దేశాలు సుంకాలు విధిస్తూ చంపేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. "చైనా సుంకాలతో చంపేస్తోంది. భారతదేశం కూడా టారిఫ్‌లతో మమ్మల్ని చంపుతోంది. బ్రెజిల్ కూడా భారీగా సుంకాలు విధిస్తోంది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, టారిఫ్‌ల గురించి తనకు తెలిసినంతగా మరే దేశానికి అర్థం కాదని అన్నారు. భారత్‌పై 50 శాతం టారిఫ్ విధించడాన్ని ఆయన సమర్థించుకున్నారు. తమ దేశ వస్తువులపై ఆయా దేశాలు అత్యధిక టారిఫ్ విధిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ వస్తువులపై సుంకాలు ఉండవని ఢిల్లీ అంగీకరించిందని ఆయన అన్నారు. తాను తీసుకున్న చర్యలతో ఆయా దేశాలు టారిఫ్‌లపై దిగి వస్తున్నాయని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్ అని ఆయన ఆరోపించారు. తాను చర్యలు తీసుకోకపోతే వారు దిగి వచ్చేవారు కాదని అన్నారు. అందుకే సుంకాలు ఉండాలని, తద్వారా ఆర్థికంగా బలపడతామని ఆయన వ్యాఖ్యానించారు. వివిధ దేశాలపై విధిస్తున్న టారిఫ్‌లు అక్రమమని ఓ ఫెడరల్ అప్పీల్ న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలపై కూడా ట్రంప్ స్పందించారు. ఈ కేసును ఇతర దేశాలు స్పాన్సర్ చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## ఈ నెల 8వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం




**వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు**
**అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి**
**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్.....**
**వేములవాడ సెప్టెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి)**
రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 02.00 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నారు.ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు..ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, రూ. 220 రక్తం పరీక్ష కోసం చెల్లించాలి. తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురాగలరు. ఉచిత బోజన వసతి కల్పించడం జరుగుతుంది.ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ..కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, మళ్లీ తీసుకురావడం జరుగుతుంది. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇవ్వబడును.సద్వినియోగం చేసుకోవాలికంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. కావలసిన పత్రాలు వెంట తీసుకురావాలి.
పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లుడాక్టర్ సంతోష్ కుమార్ 90003 02223
లయన్ బచ్చు వంశీకృష్ణ 91776 81744 లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్ 97044 28009

## బైపాస్ రోడ్డుకు మరమ్మతు పనులు పునఃప్రారంభం...




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 04 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులు గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా నిలిచిపోయాయి.దీంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వర్షాలు తగ్గిన వెంటనే మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు గురువారం పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి.వినాయక నవరాత్రోత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ పనులను మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకటరమణారెడ్డి,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,చిట్టి ప్రదీప్ రెడ్డి, కేతిరెడ్డి నవీన్ రెడ్డి,రెడ్డి అమరేందర్ రెడ్డి,కంకణాల రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు.జెసిబిలు,ట్రాక్టర్ల సాయంతో మట్టి చదును చేస్తూ రహదారి మరమ్మతులు చేస్తున్నారు.త్వరలోనే పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణం,డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు,నిమజ్జన శోభాయాత్రలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా భక్తిశ్రద్ధలతో జరగాలని ప్రజలకు,యువతకు, మండప నిర్వాహకులకు నాయకులు పిలుపునిచ్చారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా బద్దం రవీందర్ రెడ్డి ఎంపిక..



**-పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఆదర్శవంతుడైన గురువు...**
**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 04 (మన వార్తా ప్రతినిధి):**
పోరాటాల పురిటిగడ్డ గాలిపెల్లి గ్రామానికి చెందిన ఎస్ జి టీ ఉపాధ్యాయుడు బద్దం రవీందర్ రెడ్డి అరుదైన గౌరవం పొందారు.ఆయనను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేస్తూ అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం రవీందర్ రెడ్డి ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలోని రైలు బడిలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.ఒక సాధారణ పాఠశాలను'రైలు బడి'గా మారుస్తూ రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా నిలిపారు.బడిబాట కార్యక్రమంలో..మీ పిల్లలను రైలు బడికి పంపించి,వారి భవిష్యత్తును తీర్చిదిద్దండి అంటూ ప్రత్యేక ప్రచారం నిర్వహించారు.పాఠశాల విద్యార్థులకు వినూత్న రీతిలో బోధన అందించడంతో పాటు,దేశ సాంస్కృతి%-%సాంప్రదాయాలను పండుగల ద్వారా,వేషధారణల ద్వారా పరిచయం చేస్తూ ఆయన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా బద్దం రవీందర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు,తోటి ఉపాధ్యాయులు,కందికట్కూర్ గ్రామస్తులు,విద్యార్థులు,అలాగే గాలిపెల్లి వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గంగాధర క్షేత్రంలో వినాయక నవరాత్రోత్సవాలు...



**-కుంకుమార్చన అన్నదానంతో భక్తి సందడి...**
**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 04 (మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో గురువారం వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన కార్యక్రమం విశేషంగా జరిగింది.ఉదయాన్నే వందలాది మహిళలు ఆలయానికి తరలివచ్చి,మొదట ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గణపతి విగ్రహం ముందు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన చేస్తూ ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.కార్యక్రమం ముగిసిన అనంతరం శ్రీ దామోదర అన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేపట్టగా,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆహ్లాదంగా ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు,ఆలయ అర్చకులు మూగునాగరాజు శర్మ, నాగలింగంపతులు,నర్సయ్య పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గురువారం మధ్యాహ్నం 2:00 నుండి ప్రజలకు అందుబాటులో ఉంటా



**-జిల్లా ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురండి...**
**-ఒక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రతి గురువారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటారని జిల్లా ప్రజలకు ఏవైనా సమస్యలు , ఉంటే తన దృష్టికి తెలియజేయవచ్చని , సమస్యల యొక్క దరఖాస్తులను కూడా స్వీకరించడం జరుగుతుందని , నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## రెడ్డి రైతు గణేష్ మండపం ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం



**తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 04, ( మన వార్త ప్రతినిధి )**
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో రెడ్డి రైతు గణేష్ మండపం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి రాజిరెడ్డి, సర్వారెడ్డి, బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బారెడ్డి రామచంద్రం రెడ్డి,వంగపల్లి భూపతి రెడ్డి, బీరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సూదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీరెడ్డి మల్లారెడ్డి, సూదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బీరెడ్డి బుచ్చిరెడ్డి, కాసర్ల భాస్కర్, నలువాల రాజిరెడ్డి, బోడ్డ సతీష్, దుర్గంటి బాల్ రెడ్డి,కే. బ్రహ్మం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన కలెక్టర్ ఉద్యోగులు, సిబ్బందికి వడ్డించిన కలెక్టర్ సందీప్ కుమార్



**-అందరితో కలిసి భోజనం...**
**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 04 ( మన వార్త ప్రతినిధి )**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ కార్పొరేషన్ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సుజాతను కలిసిన సిపిఎం నాయకులు




**-ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరిన మండల నాయకత్వం...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 4 (మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఎం నాయకులు మున్సిపల్ కమిషనర్ సుజాతను మర్యాదపూర్వకంగా కలిసి కార్పొరేషన్‌లో ఎదురవుతున్న పలు సమస్యలను వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల లేమి తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందని వారు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, రహదారులు దెబ్బతినడం, శానిటేషన్ లోపాలు, చెత్త సక్రమంగా తొలగించకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించేలా అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సిపిఎం మండల నాయకులు కోరారు. ప్రజా సమస్యల పట్ల స్పందన చూపి చర్యలు తీసుకుంటేనే స్థానిక ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వీర్ల రమేష్, బచ్చల కూర శ్రీను, ఆంటోని, కాటిరేవుల తిరుపతి, నల్ల గోపి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్



**-33 మంది స్టాఫ్ రిపోర్టర్లతో జిల్లా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయం...**
**-ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ ని అభినందించిన చీకటి కార్తీక్...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 4(మనవార్త ప్రతినిధి)**
.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ ను విద్యానగర్ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ మాట్లాడుతూ33 జిల్లాల స్టాఫ్ రిపోర్టర్లను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తీరును అభినందించారు. అలాగే జిల్లా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్న కుమార్ ను అభినందించారు. జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజా సమస్యలు అధికారికి దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టులు , వారి కృషి సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుల రత్న కుమార్ స్టాఫ్ రిపోర్టర్లు జక్కుల ఫాల్గుణ, కత్తి బాలకృష్ణ, ఎస్.డి. సయ్యద్ రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి - కలెక్టర్ సందీప్ కుమార్



**-ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన కలెక్టర్...**
**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ -04 (మన వార్త ప్రతినిధి)**
ఇటీవల భారీ వర్షాలతో దెబ్బతిన్న వంతెన వద్ద యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాలు దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ గురువారం పరిశీలించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇటీవల వర్షాలకు వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పరిసరాల మరమ్మత్తు పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్ డీఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలి...



**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో జిల్లాలో అవసరమైన చోట మరమ్మతులు చేయించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం రోజు మినీ మీటింగ్ హల్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్ అండ్ బి , ఇరిగేషన్ , పంచాయతీ రాజ్ , విద్యా , ఆరోగ్య శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లడుతూ వర్షానికి దెబ్బతిన్న డ్రైనేజీ , ప్రధాన రహదారులు , పాఠశాల భవనాలు , ఆసుపత్రి భవనాలు , మంచినీటి సరఫరా పైపు లైన్ , అంగన్వాడి కేంద్రాలకు సంబదించిన మరమ్మతు పనులను పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన రహదారులు , గ్రామపంచాయతీ పరిధిలో దెబ్బతిన్న రోడ్లలను మరమ్మతులు చేయించాలన్నారు. తెగిపోయిన పైపులైన్ కనెక్షన్ , డ్రైనేజీ పనులను కూడా మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో , పల్లె దవాఖాన , ఎక్కడ అయిన పాత భవనాలు ఉండి అవి ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్నట్లు అయితే వాటిని గుర్తించి వెంటనే రిపేర్లు చేయాలని సూచించారు. పాత స్కూల్ భవనాలు , అంగన్వాడీ కేంద్రాలు కూడా వర్షాలకు దెబ్బతిన్న వాటిని కూడా వెంటనే మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ...




**-హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 17వ వార్డు గంజ్ మార్కెట్ యార్డ్ లో గల స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరి ఉన్న గణములకు అధిపతి అయిన గణపయ్య నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు యువజన సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , టిపిసిసి కార్యదర్శి తంగేళ్లపల్లి రవికుమార్ , తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ కార్యదర్శి పసుపునూరి నాగభూషణం , యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మార్తా వెంకటేషం లు హాజరై గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కలెక్టర్ జెయింట్ కలెక్టర్లకు సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గంజ్ మార్కెట్ యార్డ్ లో గల వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాగణపతి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణపయ్యను కోరుకున్నట్లు తెలిపారు. అయితే గత 1978 అంటే 48 దశాబ్దాలకు పైగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తుల కోసం మార్కెట్ యార్డ్ గంజ్ ఏరియాలో మహా ఘనపయ్యను ప్రతిష్టించి హెూమాలు , యజ్ఞాలు , అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇలా అనేక రకాల భగవంతుని కార్యాలు ఆనాటి రంగం పెద్ద మనుషుల ఆశీస్సులతో నేటి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా బోనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలలో ఆధ్యాత్మికతతో కూడిన భక్తి భావనను పెంపొందించినట్లు స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు ప్రత్యేకంగా అభినందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. వినాయక చవితి రోజు గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించిన రోజు నుండి మొదలుకొని నిమజ్జన శోభాయాత్ర వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరపడం , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాలను చేపట్టాలని సంఘం సభ్యులతోపాటు భువనగిరి పట్టణంలో కొలువుదీరి ఉన్న గణపయ్య మండపాల నిర్వహకులను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు పసుపునూరి మనోహర్ , జూలూరి కిరణ్ , ఎడవెల్లి నవీన్ కుమార్ , మంచి కంటి రవికుమార్ , కూరెళ్ళ విశ్వం , మంచ్యాల రమేష్ , బాదం వెంకటేశ్వర్లు , బెలిదే ఆనంద్ , ఇమ్మిడి నరేష్ , లెంకలపల్లి శ్రీధర్ , పత్తి హరిశంకర్ , రాజశేఖర్ , ఉదయ్ కుమార్ , వెంకటయ్య , డోగిపర్తి ఓం ప్రకాష్ , గంజ్ ఏరియా వ్యాపారస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**-ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలి...**

**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి** భూ భారతి రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురు వారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించాలన్నారు భూ భారతి , రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి , సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమై నంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు.తహసీల్దార్ కార్యాలయానికి అర్జీదారుని తో కలెక్టర్ మాట్లాడి ఏ సమస్యల మీద వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ నీ కోరారు. అనంతరం యాదగిరిగుట్ట మండలంలోని మైలార్ గూడెం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు .ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్న ఇండ్లకు డబ్బులు తొందరగా గానే మీ అకౌంట్ లలో పడుతున్నాయ అని చెప్పారు. దసరా పండుగ వరకు లబ్దిదారులు ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసుకునేలా ఇంటి పనులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## రహదారి నా "రాళ్లతో కూడిన దారి"



**-పాత ఇంటిని కులగొట్టి రాళ్లతో కూడిన మట్టిని రోడ్డులో పోసిన వైనం...**

**మొయినాబాద్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 04:(మన వార్త ప్రతినిధి)** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సూరంగల్ రెవెన్యూలో గల సూరంగల్ నుంచి కనకమామిడి వెళ్లే లింక్ రోడ్డులో కులోగొట్టిన మట్టిని పెద్ద పెద్ద రాలతో సహా రోడ్డులో అడ్డంగా ఇష్టం వచ్చినట్టు పోసారు. దింతో అదే రోడ్డులో నిత్యం ప్రయాణించే వాహనదారులు. రైతులు, ప్రజలు వాపోతున్నారు,చాలా మంది వాహనదారులు రైతులు ఈ మార్గం రాకపోకలు సాగిస్తుంటారు మాకు జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ బాధ్యత తీసుకోని స్పదించాలి అని అంటున్న వాహనదారులు, రైతులు....

## రెడ్డి రైతు గణేష్ మండపం ఆధ్వర్యంలో కుంకుమ పూజ, అన్న ప్రసాద కార్యక్రమం



**సిరిసిల్ల , సెప్టెంబర్ 04, మన వార్త.** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో రెడ్డి రైతు గణేష్ మండపం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ, అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మహిళలు 25 మంది హాజరయ్యి భక్తి శ్రద్ధ లతో కార్యక్రమం విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సూదిరెడ్డి రాజిరెడ్డి, సర్వారెడ్డి, బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బారెడ్డి రామచంద్రం రెడ్డి,వంగపల్లి భూపతి రెడ్డి, బీరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సూదిరెడ్డి , బీరెడ్డి మల్లారెడ్డి, సూదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బీరెడ్డి బుచ్చిరెడ్డి, కాసర్ల భాస్కర్, నలువాల రాజిరెడ్డి, బోడ్డ సతీష్, దుర్గంటి బాల్ రెడ్డి,కే. బ్రహ్మం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి



**మల్యాల, సెప్టెంబర్ 04(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మరాటి సత్తయ్య ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు గురువారం స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం అందజేశారు. స్థానిక ఎక్స్ రోడ్ ప్రాంతంలో కులసభ్యుల సహకారంతో కొనుగోలు చేసిన స్థలంలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసినదిగా వినతిలో పేర్కొన్నారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చాడని కుల సభ్యులు తెలిపారు. వినతి సమర్పించిన వారిలో మరాఠి శ్రీనివాస్, గంగాధర్, నులుగొండ సురేష్, శ్రీనివాస్, గాండ్ల మల్లేశం, మహేందర్, ప్రవీణ్, వంగల రమేష్ తదితరులు ఉన్నారు.

## బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**-అధికారులను ఆదేశించిన ఎంపీ హర్షం వ్యక్తం చేసిన కాలేజీ విద్యార్థినిలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 4 (మన వార్తా ప్రతినిధి)** చుంచుపల్లి సెప్టెంబర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీలో గురువారం బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. 2022 సంవత్సరం నవంబర్ మాసంలో ప్రారంభించబడినది బీఎస్సీ నర్సింగ్ కోర్స్ నాలుగు సంవత్సరాలు చదవవలసి ఉంటుందని ఒక్క బ్యాచ్ నందు 60 మంది విద్యార్థులు ఉంటారని ఈ కాలేజీ నందు 180 మంది విద్యార్థినిలు చదువుతున్నారు ఇంటర్మీడియట్ బైపిసి పాసై ఎంసెట్ క్వాలిఫై అయినా విద్యార్థినిలు బి .ఎస్సీ నర్సింగ్ కోర్స్ చదువుటకు అర్హులు .కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ వారి ద్వారా ఆన్లైన్ విధానంలో విద్యార్థినిలను ఎంపిక చేయబడతారని ప్రస్తుతం నర్సింగ్ కాలేజీ నందు 25 మంది ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ 4 నలుగురు గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఆఫీస్ స్టాఫ్ 17 గవర్నమెంట్ అధ్యాపకులు పనిచేయుచున్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ రామ టాకీస్ రోడ్ లో అద్దె భవనంలో కొనసాగింది అక్కడనుండి ఇప్పుడు చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించబడిన ఐటీఐ కాలేజ్ లో నర్సింగ్ కాలేజి ని రామసహాయం రఘురాంరెడ్డి ,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో కలెక్టర్ %ం% డిస్టిక్ మెజిస్ట్రేట్ జితేష్ వి పాటిల్ భవనాన్ని కళాశాలకు కేటాయించారు.ఎమ్మెల్యే ఎంపీ లు కలిసి భవనాన్ని ప్రారంభించారు.భవనాన్ని కేటాయించటం పట్ల ప్రిన్సిపల్ జ్యోతి అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇంకా మెరుగైన వసతుల కల్పిస్తామని అతిథులు తెలియజేశారు. బైపాస్ రోడ్డులో ఉన్న బెల్టు షాపులు అన్నిటిని వెంటనే చర్యలు చేపట్టి మూసివేయాల్సిందిగా సిఐ నీ ఆదేశించిన ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి.విద్యార్థులు ఉన్నతమైన స్థితికి ఎదగాలని వారి రక్షణ కూడా మన బాధ్యత అని పోలీస్ శాఖ వారు అనుక్షణం పెట్రోలింగ్ నిర్వహిస్తూ తరచుగా నర్సింగ్ కాలేజీని సందర్శించాలని వారు సిఐ కి తెలియజేశారు. ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ మహిళలకు రక్షణగా కాంపౌండ్ వాల్కు కూడా టెండర్లు పిలిచి వెంటనే గోడగట్టే విధంగా చర్యలు తీసుకుంటామని ఎవరు అధైర్యపడవద్దని మంచిగా చదువుకోవాలని వారు కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు డిఈ శ్రీనివాసు ఎమ్మార్వో కృష్ణ ఎంపీడీవో సుభాషిని ఎంపీ ఓ సత్యనారాయణ అగ్రికల్చర్ ఏవో రాజేశ్వరి ఏఈఓ మమత చుంచుపల్లి మండల అధ్యక్షులు వాసిరెడ్డి మురళి టీపీసీసీ నాగ సీతారాములు సిపిఐ నాయకులు మాజీ ఎంపీపీ సలిగంటి శ్రీనివాస్ తదితర సిపిఐ కాంగ్రెస్ నాయకులు బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యులతో అదనపు కలెక్టర్ సమావేశం...



**-గ్యాస్ డెలివరీ బాయ్స్ నిబంధనలకు లోబడి మాత్రమే ఛార్జీలు తీసుకోవాలి...**

**-ఏజెన్సీ వాళ్ళు నిబంధనలు ఉల్లంగించినయెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటాం...**

**-సంబంధిత ఏజెన్సీ యజమాన్యులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని అందరూ గ్యాస్ ఏజెన్సీ యజమాన్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో గ్యాస్ ఏజెన్సీ యజమాన్యులకు కలెక్టరు (పౌరసరఫరాలు) ఈ క్రింది సూచనలు జారీ చేశారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే ఛార్జీలు తీసుకోవాలని , అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని సూచించారు. గ్యాస్ సిలిండర్లను బుకింగ్ చేసుకున్న వినియోగ దారులకు కాకుండా , ఇతరులకు డెలివరీ చేయకూడదని తెలిపారు.రాబోవు పర్వదినాలలో గ్యాస్ సిలిండర్లు సరిపడు విధంగా ఉంచుకోవలసినదిగా సూచించారు. హెూటల్లు , ఇతర వ్యాపార కేంద్రాలలో కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్లు డెలివరీ చేయకూడదని సూచించారు. ఎవరైనా గ్యాస్ ఏజెన్సీ వారు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించినయెడల చట్టపరమైన చర్యలు గైకొనబడునని తెలియజేశారు.

## పెద్దలింగాపూర్‌లో గణపతి మండపాలకు 55 వేలు విరాళం...



**-మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి సహకారం...**


**ఇల్లంతకుంట సెప్టెంబర్ 04 (మన వార్తా ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో గురువారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని అన్ని గణపతి మండపాలను సందర్శించిన ఆయన,కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు 55,000 వేల రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ,యువత,కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గణపతి మండపాలను దర్శించి పూజల్లో పాల్గొనడం,అన్నదాన కార్యక్రమంలో భాగమవడం ఆనందంగా ఉంది.గణనాథుని దీవెనలు ఎల్లప్పుడూ మీ అందరిపై ఉండాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువతో ఘనంగా కేతిరెడ్డి నవీన్ రెడ్డిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు,యువత,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సంక్షేమ హాస్టల్లో హెల్త్ క్యాంప్..




**గంభీరావుపేట సెప్టెంబర్ 4 మన వార్త ప్రతినిధి..** గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మల గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్లో హెల్త్ క్యావ్ గురువారం రోజు నిర్వహించారు. ఇందులో భాగంగా 446 విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగ అందులో 24 మంది సర్ది,3 దగ్గు, 4 చర్మ సంబంధ వ్యాధులు, 4 కడుపునొప్పి 2 జ్వరం, 1 పసిరికలు మొత్తం 48 మందికి పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రమేష్, భారతి శిల్ప హేమలత, కల్ప లతా మరియు ఆశ వర్కర్లు, పాల్గొన్నారు

## గుండాల మండల గణపయ్యలకు ప్రభుత్వ విప్ ఘనమైన పూజలు...



**-విప్ చేతుల మీదుగా గంగమ్మ తల్లికి చీరే పసుపు కుంకుమలు...**

**-అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 04 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి లతో కలిసి పలు వినాయకుడు మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య. గుండాల మండలం వెల్మజాల గ్రామంలో వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం మాసాన్ పల్లి గ్రామంలో ఈ మధ్య కురిసిన వర్షాలకు చెరువు నిండటంతో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చీరే సారే, పసుపు కుంకుమలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి , ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. తర్వాత వినాయకుడికి పూజలు నిర్వహించి అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సుద్దాల , అనంతారం గ్రామాల్లో పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలు పలు వినాయక మండపాల నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆబాది జమ్మికుంట లోని 13వ వార్డులో పలు అభివృద్ధి పనులు చేపట్టాలి..





**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని 13 వ వార్డు అబాది జమ్మికుంటలో పలు అభివృద్ధి పనులకై చొరవ తీసుకొని సమస్యలు తీర్చాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఊళ్ళ పోచమ్మ చుట్టూ సీసీ మరియు ఇదే దారి గుంట బంగారి పోచమ్మ వెళ్లే దారి గుంతల మయంగా మారాయని, వర్షాలు పడితే బురద నిలిచి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు సిసి రోడ్డు వేయాలని కోరారు. అలాగే శివాలయం వెనుక నుండి గుండ్ల చెరువు పక్కనుండి పెద్దమ్మ గుడి వరకు ఆనుకొని ఉన్న మట్టి రోడ్డును కూడా సిసి వేయగలరని, ఊర్లో ఎవరైనా చనిపోతే ఈ దారి గుండానే తీసుకెళ్లాలి అలాంటి సమయంలో వర్షం పడితే నడవడానికి కూడా నానా అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. బస్టాండ్ ఏరియా నుండి ప్రభుత్వ పాఠశాల వరకు ఒక మురికి కాలువ ఉంది దానిని నుండి మురికి నీరు వెళ్లడం లేదు అక్కడినుండి గుండ్ల చెరువు వరకు మామూలు కాలువ ఉంది మాచినపల్లి వైపు నుంచి మరో కాలువ దీనికి లింక్ అయి ఉంటది అది కెనాల్ వాటర్ ఇందులో కి వస్తాయి కావున దీని పక్కనే కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఉంది.మురికి కాలువలు నిర్మించాలి, సీసీ రోడ్లు వేసి వార్డు లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## అల్వాల్ కొత్త చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 4 మన వార్త :**అల్వాల్ కొత్త చెరువు వద్ద జరుగనున్న వినాయక నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, జిహెచ్ఎంసి, శానిటేషన్, జలమండలి, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు ఆయనతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా సాగేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని సూచించారు.నిమజ్జన స్థలానికి వచ్చే భక్తుల కోసం తాగునీరు, శౌచాలయాలు,విద్యుత్ వెలుతురు, ట్రాఫిక్ నియంత్రణ వంటి సౌకర్యాలను సమర్ధవంతంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.అలాగే అవసరమైన చోట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన, వినాయక నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, యాదగిరి గౌడ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, సురేష్ తో పాటు కార్యకర్తలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి...



**రామాయం పేట సెప్టెంబర్ 4(మన వార్తా ప్రతినిధి)** రామాయంపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు పర్యటించారు పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, వినాయక మండపాల దగ్గర నిర్వాహకులు ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు వరదలు ఓవైపు పండగ చాలా ఇబ్బందికర పరిస్థితిలో పండుగ జరుపుకోవడం జరిగిందని సంతోషంగా జరుపుకోవాల్సిన వినాయక చవితి పండుగను బాధాకరంగా జరుపుకోవడం జరిగిందని ఆయన అన్నారు, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని చెరువులన్నీ కూడా నిండుగా ఉన్నాయని నిమజ్జనం సందర్భంగా జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమర్జనం కార్యక్రమాలు జరుపుకోవాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, గజవాద నాగరాజు,ఎనిశెట్టి అశోక్, దేమే యాదగిరి, మహేందర్ రెడ్డి, శివప్రసాద్,దామోదర్,అశోక్ నాయక్,బిక్షపతి, ఎర్రంఆంజనేయులు, సత్య సాయి తేజ, సాయి విక్రమ్, ప్రశాంత్, పవన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## గణపతులను నిమజ్జనం చేసే సిద్దేశ్వర గుండం,బంధం చెరువు ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ సెప్టెంబర్ 04(మనవార్త ప్రతినిధి):**గణపతి నిమజ్జనోత్సవానికి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.గురువారం హనుమకొండలోని సిద్దేశ్వర గుండం,కాజీపేట పరిధిలోని బంధం చెరువు నిమజ్జన ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు.నిమజ్జన ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లను గురించి జిడబ్ల్యూఎంసి కమిషనర్,అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసి నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలో మొత్తం 11 ప్రదేశాలలో నిమజ్జనోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు.ఇందులో హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం,కాజీపేట బంధం చెరువు, చల్ల చెరువు,హసన్ పర్తి పెద్ద చెరువు,భీమారం చెరువు, గుండ్ల సింగారం చెరువు,పరకాల పరిధిలోని పలు చెరువులలో గణపతి నిమజ్జనోత్సవం జరగనున్నందున ఉత్సవాల పర్యవేక్షణకు నోడల్ అధికారులను, వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గణపతి నిమజ్జనోత్సవ ప్రదేశాలలో క్రేన్లు,నీటి తెప్పలను సిద్ధం చేసినట్లు తెలిపారు.వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.నగర పరిధిలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు,కాజీపేట తహసిల్దార్ భావు సింగ్,హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, మున్సిపల్,రెవెన్యూ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు




**జగిత్యాల జిల్లా: సెప్టెంబర్ 4 : మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గౌరవ శ్రీ ఎల్ రమణ పుట్టినరోజు పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. తదుపరి ఎల్ రమణ గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. మరియు శ్రీ వాల్మీకి ఆవాసంలో పిల్లలకు ఒక్కరోజు భోజన నిర్వహణ ఖర్చులు మరియు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం 7వ వార్డు గౌతమి నగర్ లో వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసి,7వ వార్డు ప్రజలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ , ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, తాజా మాజీ కౌన్సిలర్లు అవారి శివకేశారి బాబు, దేవేందర్ నాయక్ రాథోడ్, ప్యాక్ చైర్మన్ అయిల్నేని సాగర్ రావు,అల్లాల దామోదర్ రావు,వొళ్ళాల గంగాధర్ , దయ్యాల మల్లారెడ్డి,కోరుకంటి రాము,వనమాల నిరంజన్, గడ్డం లక్ష్మీపతి, నవ్వోత్ రవీందర్, బుర్ర శ్రీధర్ గౌడ్, చెని తిరుపతి, గంగిపల్లి వేణుమాధవ్ , కొట్టిన గంగిపల్లి శేఖర్,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్, మైనారిటీ నాయకులు ఆసిఫ్, ఎత మత్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి



**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి..**


**హనుమకొండ సెప్టెంబర్ 04(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని భద్రకాళీ దేవాలయం మాఢ వీధుల నిర్మాణం,కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు, వేయి స్తంభాల దేవాలయం,సివిల్ సప్లై గోదాంలు,కాజీపేట ఆర్ఓబి, తదితర అభివృద్ధి అంశాలపై కుడా ఛైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,కుడా పీవో అజిత్ రెడ్డి,ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు,భూమి కొలతల శాఖ ఏడి శ్రీనివాసులు,ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనుల పురోగతి, తీసుకుంటున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు.ఈ సందర్భంగా భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంపై కుడా పిఓ అజిత్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణంలో భాగంగా 800 మీటర్లకు గాను ఇప్పటివరకు 400 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయని మిగతా పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ మాఢ వీధుల నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు.కాజీపేట ఆర్ఓబి పనులు వేగంగా జరగాలని ఎమ్మెల్యే అన్నారు.ఆర్ఓబి పనుల విషయంలో జాప్యం చేయకుండా త్వరగా పూర్తయ్యే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కలెక్టర్, కమిషనర్,అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.ఈ సమావేశంలో కుడా ఈఈ భీమ్ రావు,హౌసింగ్,రెవెన్యూ,సర్వే,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సాయి రెడ్డి నగర్ కాలనీలో గణపతి పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 4 మన వార్త :**అల్వాల్ సర్కిల్లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ సాయి రెడ్డి నగర్ కాలనీలో గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.భక్తి శ్రద్ధలతో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం అధ్యక్షుడు దిలీప్, ఉపాధ్యక్షురాలు శ్రీలత, కార్యదర్శి విజయ్,దివ్యవాణి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, సర్వేష్ , నవీన్,సంతోష్ రెడ్డి, వెంకటేశ్ మరియు కాలనీ వాసులు,స్థానిక నాయకులు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అల్వాల్ మచ్చబొల్లారం డివిజన్లలో గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 4 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్,మచ్చబొల్లారం డివిజన్లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలిసి గణనాథుని ఆశీస్సులు పొందారు.ఎమ్మెల్యే తన వంతు సహాయంగా మండపాలకు ఆర్థిక సహాయం అందజేసి, రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని గణేశుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,తోట నరేందర్ రెడ్డి,డోలి రమేష్, యాదగిరి, శరణ గిరి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండపాలు ఏర్పాటు చేసిన యువత సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.యువతలోని ఉత్సాహం అభినందనీయమని, అందరి సమష్టి సహకారంతోనే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# యూరియా కొరతపై పరస్పర విమర్శలు...




**– మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వెంకట్ రాములు...**

**దేవరకద్ర,సెప్టెంబర్04(మన వార్త ప్రతినిధి)** రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రమై రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్,బీజేపీ పార్టీలు కలిసి పరస్పర నిందలతో పబ్బం గడుపుకొంటున్నాయని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి వెంకట్ రాములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేశారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో సిపిఎం పార్టీ మండలం కమిటీ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఏసిఎస్)కేంద్రం దగ్గర వున్నా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం... సంబంధిత అగ్రికల్చర్ అధికారులతో ఏడిఏ దామోదర్, ఏఓ గాయత్రి కలిసి వారితో యూరియా సమస్యపై చర్చించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ... తెల్లవారు జామునుంచే ఎరువుల కోసం రైతులు పిఏసిఎస్ కేంద్రాల వద్ద బారులు తీరి తిండీతిప్పలు లేకుండా పడిగాపులు కాస్తున్నా ఇటు కాంగ్రెస్,అటు బీజేపీ సర్కారు దొంగ డ్రామాలు ఆడుతూ రైతుల ప్రయోజనాలను పణంగా పెడుతున్నాయని ఆరోపించారు.యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఆ రెండు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అసలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని కోరారు. యూరియా పంపాల్సిన బాధ్యతను మరిచి కేంద్రంలోని బీజేపీ సర్కారు, తెప్పించుకోవాల్సిన బాధ్యతను మరిచి రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు అన్నదాతలను ఆగం చేస్తున్నాయని సూచించారు.రైతుల ప్రయోజనాలు పక్కన నెట్టి రాజకీయాల కోసం ఆ పార్టీ నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. మండలంలో యూరియా కొరత లేకుండా తక్షణమే రైతులకు అందుబాటులో సరఫరా స్టాకు ఉండేటట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు వెంకటేష్, మొగిలి,రైతులు తదితరులు పాల్గొన్నారు.


## రామాయంపేటలో పర్యటించిన సి డి ఎం ఏ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోత్స్న...



**రామాయంపేట సెప్టెంబర్ 4 (మన వార్త ప్రతినిధి)**

రామాయంపేట మున్సిపల్ పట్టణంలో తెలంగాణ రైసింగ్ వందరోజుల కార్యక్రమంలో భాగంగా నేడు సిడిఎంఏ హైదరాబాద్ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోత్స్న పర్యటించారు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను, నిండి ఉన్న మురుగు కాలువలను, ఆమె పరిశీలించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలో గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు అన్ని మురుగు కాలువలు నిండు ఉన్నాయని, గ్రామస్తులు తమ ఇళ్లల్లో ఉన్నటువంటి చెత్తను తీసుకువచ్చి మురుగు కాలువలలో వేయడంతో అవి నిండి రోడ్డుపై పొంగిపొర్లుతున్నాయని దీని ద్వారా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని మున్సిపల్ కార్మికులు చేపట్టే పనులకు గ్రామస్తులు కూడా సహకరించాలని ఆమె సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దేవేందర్, ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## వరసిద్ధి వినాయక అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నిజాంపేట్, సెప్టెంబర్ 4(మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ లోని లయన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మండపం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గోని భక్తులకు వడ్డించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ విగ్నేశ్వరుడికి నవరాత్రులు భక్తి, శ్రద్దాలతో పూజలు అందించి స్వామివారి ఆశీస్సులు పొందినరాని కొనియాడారు.గణనాథుడి శోభయాత్ర కార్యక్రమంలో యువతి,యువకులు,భక్తులు,ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు..ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సన్నీ, విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల విష్ణు, ప్రవీణ్, కేశవ్, ఎర్రోళ్ల శివ, హరీష్, నాని, నాగేష్, గౌతం ప్రసాద్, వీరేశ్, కావలి సాయికిరణ్, దయానంద్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## మోషన్ కాలేజిలో మహా అన్నదాన వితరణ: ఛైర్మన్ వేణుగోపాల్




**హసన్ పర్తి సెప్టెంబర్ 04(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ ఎర్రగట్టు గుట్ట వద్ద మోషన్ జూనియర్ కాలేజీ లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించిన.మోషన్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఎనిమిది రోజుల నుండి గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో అన్నదానం కార్యక్రమం చేపట్టగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు,కాలనీ వాసులు,భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్,కాలేజీ సభ్యులు వడ్లకొండ సుమలత, సుష్మిత,సిద్దేష్ గౌడ్,మండల రాజు,శనిగరపు సుమన్,మౌనిక,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో నాయిని దంపతులు...



**హనుమకొండ సెప్టెంబర్ 04(మనవార్త ప్రతినిధి):**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వైభవోపేతంగా సాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా,వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆయన సతీమణి నీలిమ నేడు నగరంలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు.శ్రీ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు,ప్రజలందరూ గణపతి బప్పా ఆశీస్సులతో ఆనందంగా,ఆరోగ్యంగా,అభివృద్ధితో జీవించాలి అనే ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయా డివిజన్ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 4 మన వార్త ప్రతినిధి..**

గంభీరావుపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం. ప్రభాకర్ అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్ పిఓ పాక.ధర్మపురి ఆధ్వర్యంలో డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా, వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తిలోని అంతర్గత శక్తులను వెలికి తీయడానికి దోహదపడేది విద్య అని, అటువంటి విద్యను బోధించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ కూడా అభినందనలు తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి, భారత దేశ ఔన్నత్యానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని, ఉపాధ్యాయ వృత్తి మాత్రమే కాకుండా రాజనీతివేత్త, విద్యావేత్త, దౌత్యవేత్త గొప్ప రాజనీతి కోవిదుడని కొనియాడారు. భారతదేశం మొదటి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా,సోవియట్ యూనియన్ కి దౌత్య రాయబారిగా అతడు చేసిన సేవలు అనిర్వచనీయమని ప్రశంసించారు. విద్యార్థులందరూ అతని అడుగుజాడలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి. వాణి, టి ఎస్ కే. సికోఆర్డినేటర్ డాక్టర్. జె.శ్రావణ్ కుమార్,డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్.కె. వి.బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్ ,కృష్ణ ప్రసాద్ ,మహేష్, జగన్నాథం, శైలజ,భార్గవి, దీపిక, రమ్య,రవీందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు...



**రామయంపేట సెప్టెంబర్ 4 (మన వార్తా ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి, గత 75 సంవత్సరాల నుండి కొనసాగుతున్న ఉత్సవాల్లో భాగంగా వజ్రోత్సవ వేడుకలు కనుల పండుగగ నిర్వహిస్తున్నారు, నేడు 9వ రోజులో భాగంగా వినాయక మండపం వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు, వినాయక మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన హనుమంతరావును ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య మమహిళా మహా సభ, ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ప్రతిరోజు ఉదయం రాత్రి వేళల్లో వినాయక మండపం వద్ద భజన సంకీర్తనలతో దైవ నామ స్మరణతో ఆర్యవైశ్య మహాసభ ప్రాంగణమంతా మారుమ్రోగి పోయింది, ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ నాయకులు మాట్లాడుతూ గత 75 సంవత్సరాల నుండి వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని నిర్వహిస్తున్న వజ్రోత్సవ కార్యక్రమాలలో హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామాలు, దైవ సంకీర్తనలతో పాటు భజన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, మట్టి గణపతి లను తయారు చేయించి వాటిని చెరువులలో నిమజ్జనం చేయడం జరిగిందని, రసాయన పదార్థాలతో తయారుచేసిన గణపతులను నీటిలో నిమజ్జనం చేస్తే నీరంతా కలిసినట్టు ఉందని కలుషితం అవుతుందని దానిని అరికట్టేందుకు మట్టి గణపతులను తయారు చేయడం జరిగిందని వారు తెలిపారు, స్వామివారి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పబ్బా సత్యనారాయణ, పల్లెర్ల రమేష్,గుండు సత్యనారాయణ, గజవాడ నాగరాజు, ఎనిశెట్టి శ్రీవాణి, బొమ్మెర లావణ్య, గుండు శ్యామల, ఎనిశెట్టి అశోక్, సంతోష్, శ్రీనివాస్, కిరణ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాతరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలి



**–కందుకూరి సోమన్న మాదిగ...**

**హనుమకొండ జిల్లా ఇన్చార్జ్** హనుమకొండ సెప్టెంబర్ 04(మనవార్త ప్రతినిధి):వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచి ఇవ్వాలని కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులకు 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తామని ఎంఆర్పిఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ హెచ్చరించారు.గురువారం హరిత కాకతీయ హోటల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల తొమ్మిదిన జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమం ఉపరాష్ట్రపతి ఎన్నిక ఉన్నందున వాయిదా వేయడం జరిగిందని దాని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచి ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కార్యచరణ ఇవ్వడం జరిగిందని ఆ కార్యాచరణలో భాగంగా ఈనెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం వేలాదిమంది వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులతో ముట్టడిస్తామని, ప్రతి మండల ఎమ్మార్వో కార్యాలయాన్ని వేలాదిమంది పెన్షన్ దారులతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈనెల 20 న హైదరాబాద్ నుండి మొదలుకొని కోదాడ వరకు జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. హనుమకొండ జిల్లా పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరి మార్చుకొని వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదని అన్నారు.ఈ నెల 8న జరిగే జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయడం కోసం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు వేలాదిమందిగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో.మాదిగ యువసేన జాతీయ నాయకులు చాతల్ల శివ మాదిగ ,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సింగారపు స్వామి మాదిగ ,ఎంఎస్పి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ ,జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగఆయా మండలాల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యాలయాలలో సీట్లు సాధించాలి..



**– ఐ ఐ టి మద్రాస్ ప్రొఫెసర్ బి. బీరయ్య...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త ప్రతినిధి):** గ్రామీణ విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి సాంకేతిక విద్యాలయాలలో సీట్లు సాధించాలని ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ బీ. బీరయ్య అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు జె ఏ ఏం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఐటీ, ఐఐటీ వంటి విద్యాలయాలలో సీట్లు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.జె ఏ ఎం అనేది అఖిల భారత స్థాయిలో ఐఐటీ, ఎన్ఐటీ లలో పీజీ చేయడానికి అర్హత పరీక్ష అని, దేశంలో 22 ఐఐటి లు, 32 ఎన్ ఐటి లలో సుమారు 6000 పైనా పీజీ సీట్లున్నాయి, జె ఏ ఎం ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకొని ఐఐటీ, ఎన్ఐటీ లలో పీజీ సీట్లను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ ఎస్ ఓదెలు కుమార్, రాజేంద్రం, గణేష్, శ్యామల,మాధవి, రాజకుమార్, ఉమాకిరణ్, డా. రవి, ఎల్.రవీందర్,పి. శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, శ్రీనివాస్, మమత, ప్రశాంత్, శ్రీకాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్,రమేష్, అనూష, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుల నిమజ్జన ఘాట్ ను సిపి పరిశీలన..



**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త (ప్రతినిధి):** వినాయక విగ్రహాల నిమజ్జనం ఘాట్ ను సిపి గౌస్ అలం పరిశీలించారు. గణపతి నవరాత్రుల ఉత్సవాల అనంతరం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు వద్ద వినాయక నిమజ్జనం కోసం చేస్తున్న ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మికుంటలో నిమజ్జనం కోసం ఘాట్లను ఏర్పాటు చేశామని, వందకు పైగా వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం వస్తాయని అన్నారు. చెరువు దగ్గర భారీ గేట్లు, లైటింగ్, మెడికల్ క్యాంప్, పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు ఇన్చార్జి ఏసిపి శ్రీనివాస్ జీ,మున్సిపల్ కమిషనర్ అయజ్,మేనేజర్ రాజీ రెడ్డి, నయాబ్ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ,మాజి చైర్మెన్ రాజేశ్వరరావు, సిఐ రామకృష్ణ, రూరల్ సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై లు విద్యుత్తు,అగ్నిమాపక,వైద్య అధికారులు,పోలిస్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో అలరించిన చిన్నారుల జానపద నృత్యాలు..



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్4 (మనవార్త)**
పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కుంట్లూరు రవిశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో గురూజీ ప్రణవి ఆధ్వర్యంలో చిన్నారులు భరతనాట్యం, జానపద నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. అనంతరం భరతనాట్యంలో ప్రతిభను కనబరిచిన చిన్నారి క్రితికా రెడ్డి అనంతుల, దుంపల ఊర్వి లకు అసోసియేషన్ సభ్యులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ.. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో ప్రతిభను వెలికి తీయటమే కాకుండా వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ మహేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ సురేష్ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ వృద్ధులకు భోజనం వితరణ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త (ప్రతినిధి):** ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తమ వంతు సహకంగా వినాయకుడు నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని ఇల్లంతకుంట లోని రామ సాయి వృద్ధాశ్రమం లీని వృద్ధులకు భోజనం వితరణ చేశారు. వృద్ధులకు భోజనం పెట్టే సదవకాశాన్ని కల్పించినందుకు రామ సాయి వృద్ధాశ్రమం మేనేజర్ ఆది రెడ్డి కి ఆదిత్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎలుక దేవేందర్ రెడ్డి, డాక్టర్ ఆకుల శ్రీనివాస్, అయ్యప్ప గుడి కమిటీ సభ్యులు అడువాల శ్రీధర్ మరియు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. వృద్ధులు వికలాంగులు మరియు పేద ప్రజల కొరకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటారని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి అన్నారు.

## శ్రీ సాయి యూత్ ఆధ్వర్యంలో గణేష్ మహారాజ్ పల్లకి సేవ



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 4, మనవార్త.**
ఉప్పల్, చిల్కానగర్ లోని న్యూ రాంనగర్ కాలనీలో శ్రీ సాయి యూత్ అసోసియేషన్ 22వ సంవత్సరం శ్రీ గణేష్ మహారాజ్ యొక్క పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో, కోలాటాలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని హట్టహసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ గణేష్ మహారాజ్ యొక్క పల్లకి సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, గణనాథుడిని వీధివీధిన ఊరేగిస్తూ దేవుడిని ప్రజలకు మరింత చేరువ చేస్తున్నట్లు తెలిపారు. కాలనీ వాసులు కూడా ఎంతో ఆప్యాయంగా స్వామివారిని మంగళ హారతులతో ఆహ్వానించి కొబ్బరికాయలు కొట్టి తమ కోరికలను నెరవేర్చుకుంటున్నట్లు వెల్లడించారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను కాలనీవాసులు, రాజకీయ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, చిలకనగర్ డివిజన్ మాజీ బిజెపి అధ్యక్షులు గోనే శ్రీకాంత్ ముదిరాజ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు జైదు వేణు,గోపాల్ రెడ్డి,రాము చారి,రుక్మారెడ్డి, నరసింహచారి,మోహన్ రావు, తాళ్లపల్లి శ్రీకాంత్ గౌడ్, బాబు, నర్సింగ్,జైదు నవీన్, వినోద్ చారి,నవీన్,రామా చారి, శ్రీనివాస్ చారి,రాము గౌడ్, ఇంద్రపాల్ అనిల్,రామ్ రెడ్డి,వినోద్,సైదులు,రఘు, పెదపాడు భాస్కర్,దడిగే పరశురాములు,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం...



**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త (ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే గణపతి నిమజ్జనం ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనంలో ఎక్కడ కూడా లైట్స్ లేవని, గుంతలు ఉన్న చోట చిప్స్ నింపాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల చెరువు, నాయిని చెరువు, ధర్మారం చెరువు, రామన్నపల్లి చెరువు, కొత్తపల్లి చెరువు ప్రాంతంలో లైట్స్ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కాకతీయ హాస్టల్ , అంబేద్కర్ చౌక్ ,గాంధీ చౌక్, లాంటి ప్రాంతాలలో మినరల్ వాటర్ డ్రమ్ పై కొత్త క్లాత్ తో కప్పి గ్లాస్ నీరు ప్రజలకు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ నిమజ్జనంలో బాధ్యత లేకుండా పని చేసిన చౌ కటిన చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబివో దీపిక , శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అవయవ దానం చేద్దాం జీవన ప్రదాతలమవుదాం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త (ప్రతినిధి):**
సదాశయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సదస్సు కార్యక్రమం జమ్మికుంట పట్టణంలోని కార్తికేయ ఐటిఐ కళాశాలలో చైర్మన్ లెంకలపెల్లి శరత్ సమక్షంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి గురూజీ విద్యార్థులకు అవయవ దానం గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం, ఈ కార్యక్రమంలో లెంకలపల్లి శరత్ మరియు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ మన తనువు మట్టిలో కలిసిన మన అవయవాలతో ఇతరులకు పునర్జన్మను ఇవ్వడమే అవయవ దానం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. మరణం తర్వాత శరీరం దేనికి పనికిరాదని, కాల్చి వేస్తే బూడిద తప్ప ఏమీ రాదని, గుంతలో పూడిస్తే మట్టిపాలవుతుందని, అదే అవయవ దానం చేస్తే జీవితంలో మనం ఒక గొప్ప పని చేశామన్న సంతృప్తి ఈ రకంగా కలుగుతుందని అన్నారు. ఒకరి మరణాంతరం చేసే అవయవదానం మరొకరి ప్రాణాన్ని, ఓ కుటుంబాన్ని నిలబడుతుందని, మరణం తర్వాత కూడా జీవించగలిగేటటువంటి ఓ గొప్ప ప్రయత్నమే అవయవదానం అని కొనియాడారు. ఈ సందర్భంగా, ప్రపంచమే చీకటిగా బ్రతుకుతున్న చూపు లేని వారి కోసం, మా వంతుగా మా కళ్ళను దానం చేస్తామని తెలిపారు. తద్వారా ఇతరుల జీవితాలలో వెలుగులు నింపడమే కాకుండా మనం మరణించిన కూడా అవయవ దానం పొందిన వారిలో మాత్రం జీవించే ఉంటామని అన్నారు. అదే విధంగా, అవయవదానం చేయడానికి అందరూ ఐక్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోబీ ఫౌండేషన్ సభ్యులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, యాంసాని సందీప్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయం చేసుకోవాలి..



**– కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్...**
**జమ్మికుంట,హుజూరాబాద్, సెప్టెంబర్ 04( మన వార్త (ప్రతినిధి):** హుజురాబాద్ డివిజన్ లో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం సూచించారు. హుజురాబాద్ ఏసీపీ కార్యాలయం నందు పోలీస్, విద్యుత్, వైద్య, మున్సిపల్, మరియు ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, నిమజ్జన ప్రదేశాలలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా బారికేడ్లు, సరైన లైటింగ్, క్రేన్లు మరియు అదనపు డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే సహాయం అందించేందుకు ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోయ్స్ తో పాటు మొబైల్ బైక్ లను ఫైర్ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రదేశాలలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు. ఊరేగింపు జరిగే మార్గాల్లో, నిమజ్జనం పూర్తయ్యే వరకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. సమావేశ అనంతరం పోలీసు కమీషనర్ హుజురాబాద్ లోని కాకతీయ కాలువ, జమ్మికుంటలోని నాయిని చెరువు నిమజ్జన ప్రదేశాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, వెంకట్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాన రాజకీయ పార్టీలు పార్టీ అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పించాలి..



**– బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్...**
**కరీంనగర్,సెప్టెంబర్04( మన వార్త (ప్రతినిధి):** కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ లాంటి రాజకీయ పార్టీలు అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ అగ్రవర్ణాలకే పార్టీ అధ్యక్ష స్థానాలను కేటాయించింది కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు అధ్యక్ష స్థానాన్ని కేటాయించింది రాబోయే పార్టీ అధ్యక్ష స్థానంలో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ బీసీలకే అధ్యక్ష స్థానాన్ని ఇవ్వాలని పార్టీలను కోరుతున్నాం ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ బీసీ రిజర్వేషన్లను 42 శాతం స్థానిక సంస్థలలో ఇవ్వడం దేనికి అనుగుణంగా అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ పంపడం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా బీసీలకే అవకాశం ఇచ్చి బీసీల కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతిగా ఉండాలని కోరుతున్నాం ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల అభ్యర్థిని కొనసాగిస్తుంది పార్టీ అధ్యక్షున్ని మార్చాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్న తరుణంలో బీసీలకే ఈ అవకాశాన్ని ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ బీసీ సంఘాల పక్షాన కోరుతున్నట్లు తెలిపారు.

# మాచనపల్లి గ్రామంలో హై మాస్ట్ లైట్స్ ప్రారంభం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త (ప్రతినిధి):** గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది. దాంట్లో భాగంగా జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామంలో రెండు ప్రధాన కూడల్ల వద్ద హై మాస్ట్ లైట్స్ పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని,అడిగిన వెంటనే లైట్స్ మంజూరు చూపించినందుకు మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బోలవేనా శంకర్ కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, ఉమ్మడి రవీంద్ర చారి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట కార్యదర్శి పుట్టిన రోజు వేడుకలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త (ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట ఫిషరిష్ కార్యదర్శి పింగిళి రాకేష్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రులు, అభిమానులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే రోజులలో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు నాయకులు పోనగంటి మల్లన్న, రామకృష్ణ, శివ, సూర్య, నవీన్, శంకర్, ప్రవీణ్, దిలీప్,సలీమ్ తదితరులు పాల్గొన్నారు

## చూస్తుండగానే 100 కోట్లు లాగేసింది



మొన్నటిదాకా మీడియా సర్కిల్స్ లోనూ పెద్దగా బజ్ లేని సినిమా కొత్త లోక. దుల్కర్ సల్మాన్ నిర్మాతగా రూపొందిన ఈ ఫాంటసీ హారర్ డ్రామాలో కళ్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ పోషించిన సంగతి తెలిసిందే. ఒక మోస్తరు అంచనాలతో రిలీజైన లోక (ఒరిజినల్ పేరు) కేవలం వారం లోపే వంద కోట్ల గ్రాస్ దిశగా అడుగులు వేయడం మల్లువుడ్ జనాలను ఆశ్చర్యపరుస్తోంది. ఇంత వేగంగా హండ్రెడ్ క్రోర్స్ అందుకున్న వాటిలో ఎల్ 2 ఎంపురాన్, తుడరమ్ తర్వాత స్థానాన్ని ఆక్రమించుకుంది. మమ్ముట్టి భీష్మ పర్వాన్ని ఇంత తక్కువ గ్యాప్ లో క్రాస్ చేయడం ఎవరూ ఊహించలేదు. కేరళలో లోక స్ట్రాంగ్ గా రన్ అవుతోంది. తెలుగు వర్షన్ విషయానికి వస్తే ఒక రోజు ఆలస్యంగా రిలీజైనా ఇప్పటిదాకా సుమారు ఆరు కోట్ల దాకా గ్రాస్ నమోదు చేసినట్టు బయ్యర్ రిపోర్ట్. ఇది షాకింగ్ ఫిగరే. ఎందుకంటే కొన్ని మీడియం రేంజ్ స్ట్రెయిట్ సినిమాలు ఇందులో సగం తెచ్చుకోవడానికే కిందా మీద పడుతున్నాయి. సుందరకాండకు మంచి టాక్ వచ్చినా అది వసూళ్లుగా మారకపోవడం సదరు టీమ్ కు అంతు చిక్కడం లేదు. కొత్త లోక దెబ్బకే తన త్రిబాణధారి బార్బరీక్ ని జనం పట్టించుకోలేదనే రీతిలో ఆ దర్శకుడు చేసిన వీడియో బాగా వైరల్ అయ్యింది. ఈ లెక్కన కొంచెం డ్రైగా ఉన్న టైంలో కొత్త లోక చేసింది ఒకరకంగా సంచలనం లాంటిదే. ఈ వారం ఘాటీ, లిటిల్ హార్ట్స్, మదరాసి వస్తున్నాయి కాబట్టి కొత్త లోక రెండో వారం రన్ ఎలా ఉంటుందనేది వాటి టాక్స్ మీద ఆధారపడి ఉంటుంది. కేరళలో ఈ టెన్షన్ లేదు. ఎందుకంటే ఇప్పట్లో దీనికి కాంపిటీషన్ వచ్చే మూవీ ఏదీ లేదు. తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు మాత్రం కొంచెం వెయిట్ చేయాల్సి రావొచ్చు.

## టీ20లో కింగ్ అతడే..




టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఆటగాళ్ల ప్రదర్శన కేవలం పరుగులు, వికెట్ల ఆధారంగా మాత్రమే కాదు, వారి నిలకడ, మ్యాచ్ విన్నర్ ప్రదర్శనల ద్వారా కూడా అంచనా వేస్తారు. అటువంటి రికార్డులలో ఒకటి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు. ఇది ఒక సిరీస్‌లో అత్యంత ప్రభావవంతమైన ఆటగాడికి లభిస్తుంది. ఈ విషయంలో భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. భారత మాజీ కెప్టెన్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ 2010 నుంచి 2024 మధ్య ఆడిన 125 మ్యాచ్‌లు, 46 సిరీస్‌లలో తన అద్భుతమైన ప్రదర్శనతో ఏకంగా 7 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. అతని నిలకడ, ఏ పరిస్థితుల్లోనైనా పరుగులు చేయగల సామర్థ్యం అతనికి ఈ స్థానాన్ని అందించాయి. భారత మరో స్టార్ బ్యాట్స్‌మెన్ సూర్యకుమార్ యాదవ్ చాలా తక్కువ సమయంలోనే ఈ జాబితాలో చేరాడు. 2021 నుంచి 2025 మధ్య ఆడిన 83 మ్యాచ్‌లు, 23 సిరీస్‌లలో సూర్య 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. అతని 360 డిగ్రీ బ్యాటింగ్ స్టైల్, అద్భుతమైన స్ట్రైక్ రేట్ అతడిని టీ20 క్రికెట్‌లో సూపర్‌స్టార్‌గా మార్చాయి. శ్రీలంక ఆల్‌రౌండర్ వనిందు హసరంగా కూడా ఈ జాబితాలో ఉన్నాడు. అతను 2019 నుంచి 2025 మధ్య ఆడిన 79 మ్యాచ్‌లు, 24 సిరీస్‌లలో 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. హసరంగా బంతి, బ్యాట్ రెండింటితోనూ జట్టుకు గేమ్ ఛేంజర్‌గా నిరూపించుకున్నాడు. పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజం కూడా 5 సార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. అతను 2016 నుంచి 2024 మధ్య ఆడిన 128 మ్యాచ్‌లు, 37 సిరీస్‌లలో ఈ ఘనత సాధించాడు. బాబర్ తన టెక్నికల్ స్కిల్స్, నిలకడ ఆటతీరుతో పాకిస్తాన్‌కు అత్యంత నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు.

## అనుష్క ఆడియో సరిపోవడం లేదా



ఘాటీ విడుదల రోజుల నుంచి గంటలకు మారిపోయింది. పలు వాయిదాల తర్వాత రిలీజ్ కు రెడీ అయిన ఈ ప్యాన్ ఇండియా మూవీలో అనుష్క టైటిల్ రోల్ చేయడం వల్ల జనంలో ఆసక్తి అయితే కనిపిస్తోంది కానీ అడ్వాన్స్ బుకింగ్స్ ఆ స్థాయిలో లేకపోవడం కొద్దిగా ఆందోళన కలిగిస్తోంది. దర్శకుడు క్రిష్ తెరపై స్వీటీ విశ్వరూపం చూస్తారని బల్లగుద్ది చెబుతున్నారు. నిర్మాతల్లో ఒకరైన రాజీవ్ రెడ్డి ఇదే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. యువి క్రియేషన్స్ కావడంతో బడ్జెట్ పరంగా రాజీ లేదని ట్రైలర్ చూస్తే అర్థమైపోయింది. మరి సోషల్ మీడియాలో అంత సౌండ్ లేకపోవడం కొంచెం ఆశ్చర్యం కలిగించే విషయం. అనుష్క బయటికి రాకుండా కేవలం ఆడియో రూపంలో ఇస్తున్న ఇంటర్వ్యూలు, ఛాట్లు సాధారణ ప్రేక్షకుల్లో అంత ఎగ్జైట్ మెంట్ కలిగించడం లేదనేది వాస్తవం. నేరుగా మీడియా కెమెరా ముందుకు వచ్చి మాట్లాడితే ఆ ఇంపాక్ట్ వేరుగా ఉంటుంది. ముఖ్యంగా ఫ్యాన్స్ త్వరగా సొంతం చేసుకుంటారు. లైవ్ కాకపోయినా కనీసం రికార్డెడ్ రూపంలో ఇచ్చినా చాలు సంతోషంగా మురిసిపోతారు. హరిహర వీరమల్లు కోసం పవన్ కళ్యాణ్ కే ప్రమోషన్ తిప్పలు తప్పలేదు. అలాంటిది అనుష్క కనిపించకపోయినా పర్లేదు, వినిపిస్తే అదే మహా ప్రసాదమని మురిసిపోయే పరిస్థితులు వాస్తవంగా లేవు. ఒకవేళ ఉదయం మొదటి షో కాగానే పాజిటివ్ టాక్ వచ్చిందా ఈ డిస్కషన్ మొత్తం దూదిపింజెలా ఎగిరిపోతుంది. కొంచెం అటుఇటు అయినా అనుష్క మీదే మొదటి నింద వస్తుంది. ప్రధాన నగరాలు మినహాయిస్తే ఘాటీకి జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో బుకింగ్స్ ఇంకా ఊపందుకోలేదు. అంటే అనుష్క ఆడియో పూర్తి స్థాయిలో పని చేయలేదు.

## ఆసియా కప్ 2025లో ఇండియా ఫేవరెట్




ఆసియా కప్-2025 ఈసారి అభిమానులకు మినీ క్రికెట్ విందు అందించనుంది. పొట్టి ఫార్మాట్లో జరగబోయే ఈ ఖండాంతర టోర్నీకి సెప్టెంబరు 9న శ్రీకారం చుడనుంది.ఆతిథ్యం భారత్‌కే దక్కినా.. పాకిస్తాన్ క్రికెట్ బోర్డుతో ఉన్న పూర్వ ఒప్పందం కారణంగా ఈ టోర్నీ తటస్థ వేదిక యూఏఈలో జరుగనుంది. ■గ్రూప్ లైనప్ : గ్రూప్-'ఎ'లో భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్.. గ్రూప్-'బి'లో శ్రీలంక, అఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్ తలపడనున్నాయి. చివరిసారి 2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో శ్రీలంక, పాకిస్తాన్‌ను ఓడించి టైటిల్ గెలుచుకుంది. ఆ టోర్నీలో భారత జట్టు సూపర్ ఫోర్ దశలోనే పాకిస్తాన్, శ్రీలంక చేతిలో ఓడి బయటపడింది.■ప్రపంచకప్‌లో టీమిండియా సత్తా:ఆ చేదు జ్ఞాపకాలను పక్కన పెట్టి, రోహిత్ సేన టీ20 వరల్డ్‌కప్-2024లో అద్భుత ప్రదర్శన కనబరచి ట్రోఫీని గెలుచుకుంది. ఆసాంతం అజేయంగా నిలిచిన భారత్ టైటిల్ సాధించింది. మరోవైపు పాకిస్తాన్ మాత్రం గ్రూప్ దశలోనే అమెరికా చేతిలో ఓడి నిష్క్రమించింది. ■చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్:2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌లో కూడా భారత్ విజేతగా నిలిచింది. అనంతరం వన్డే వరల్డ్‌కప్-2023లో ఫైనల్ చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓటమి పాలైంది. అయితే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో మాత్రం భారత్ టైటిల్ గెలిచి దూకుడు చూపింది. ఈ టోర్నీలో పాక్ ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే అవుట్ కాగా.. శ్రీలంక అర్హత పొందలేకపోయింది. బంగ్లాదేశ్ కూడా వరుస ఓటములతో ఇంటిబాట పట్టింది. ■అఫ్గనిస్తాన్ రైజింగ్ టీమ్ :ఇటీవల అఫ్గనిస్తాన్ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శనలు ఇస్తోంది. 2024 టీ20 వరల్డ్‌కప్‌లో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ను ఓడించి సెమీస్ చేరింది. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో కూడా తొలిసారి పాకిస్తాన్‌పై గెలిచి సెన్సేషన్ సృష్టించింది. చివర్లో ఒత్తిడిలో ఓడి బయటపడినా.. చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించింది. ఆ టోర్నీలో ఇంగ్లండ్‌ను ఓడించి తన శక్తిని చాటింది. మదన్ లాల్ విశ్లేషణ:భారత మాజీ క్రికెటర్ మదన్ లాల్ మాట్లాడుతూ'టీమిండియా ఈ టోర్నీలో ఫేవరెట్ జట్టే. కానీ టీ20 ఫార్మాట్లో ఎప్పుడైనా ఏదైనా జరగొచ్చు. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌ల ప్రదర్శనలతో పాటు అఫ్గనిస్తాన్ ప్రత్యేకంగా గమనించాల్సిన జట్టు. వాళ్ల ఆత్మవిశ్వాసం, ప్రస్తుత ఫామ్ అద్భుతంగా ఉన్నాయి. కచ్చితంగా గట్టి పోటీ ఇస్తారు' అని అన్నారు.ఆసియా కప్-2025 టోర్నీ సెప్టెంబరు 9న అఫ్గనిస్తాన్-హాంకాంగ్ మ్యాచ్‌తో ప్రారంభమై, సెప్టెంబరు 28న ఫైనల్‌తో ముగియనుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com